


## కరీంనగర్ మహిళా భరోసా కేంద్రం సేవలు అభినందనీయం

కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం 17-11-2025 పేజీలు : 13

# సర్వేకు సన్నద్ధం..



జగిత్యాల జిల్లాలోని చిన్న నీటి వనరుల లెక్కింపునకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ప్రతీ ఐదేళ్లకు ఒకసారి లెక్కించాల్సిన నీటి వనరుల గణన కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయింది. ప్రస్తుతం ఆరవ జాతీయ జల వనరుల గణనను నిర్వహించడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసింది. ఈనెల 17 నుంచి ఈ ప్రక్రియ మొదలు కానుంది. భారత ప్రభుత్వ పరిధిలోని జలశక్తి కార్యక్రమంలో భాగంగా జల గణన చేపడుతున్నారు. మ్యానువల్ పద్ధతిలో నీటి వనరులను లెక్కపెట్టి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు చేస్తారు. భారత ప్రభుత్వ పరిధిలోని జలశక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి చిన్న నీటి వనరులను లెక్కించాల్సి ఉంటుంది. అయితే పలు కారణాల వల్ల ఇరవై సంవత్సరాలుగా జల వనరుల గణన జరగలేదని సంబంధిత అధికార వర్గాలు అంటున్నాయి. ఈనెల 17 నుంచి చేపట్టేందుకు సీపీవో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా గొట్టపు బావులు, ఓపెన్ బావులు, చెరువులు, చిన్నపాటి కుంటలు, 2 వేల హెక్టార్లలోపు భూమికి సాగునీరు అందించే మినీ ప్రాజెక్టులను లెక్కించనున్నారు.

- జిల్లాలో జల వనరుల గణనకు కసరత్తు - తేలనున్న చెరువులు, కుంటలు, వ్యవసాయ బావుల లెక్క - సమగ్ర వివరాలు యాప్‌లో నమోదు



## జాగృతి జనం బాటను విజయవంతం చేయాలి

తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్

గోదావరిఖని , నవంబర్ 16 (ప్రజా జ్యోతి)

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపడుతున్న జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం గోదావరిఖని తిలక్ నగర్ హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సమస్యలపై తన గొంతును వినిపిస్తూ వాటికి పరిష్కార మార్గాన్ని చూపిస్తున్న ఈ యాత్ర డిసెంబర్ 3,4 తేదీలలో పెద్దపల్లి జిల్లాకు చేరనుందన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి)

ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదలకు సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ చెప్పారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో ఉచిత ఓటర్ నమోదు కార్యక్రమం

### ఓటు నమోదు చేసుకున్న లక్ష్మీపూర్ యువత



**మానకొండూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)**
మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ రంగు బాస్కరాచారి, మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు విధిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామం లో 22 మంది ఓటు నమోదు చేసుకున్నారు. ప్రజాస్వామ్యం కాపాడాలంటే ఓటు హక్కుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి శ్రీనివాస్, ఉప్పు సాయినితీష్ పటేల్, బండారి హరీష్, గుండేటి సంపత్, కూకట్ల చంద్రయ్య, బుమల్ల శ్రీనివాస్, ఎర్ర నరేష్, రాపాక రంగస్వామి, చంద్రయ్య, ఓదెలు, ఉదయ్, సురేష్, నవీన్, శ్రీనివాస్, అరవింద్ పాల్గొన్నారు.

## అయ్యప్ప "మండల' పూజ మరియు "ధ్వజారోహణ "మహోత్సవం ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో అయ్యప్ప దేవాలయములో ఆదివారము రోజున మండల పూజా మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఉదయం సుప్రభాత సేవ, నవగ్రహ పూజ, గణపతి హోమం, గణపతి సుబ్రహ్మణ్య పూజ, అయ్యప్ప స్వామి వారి విశేష అభిషేకం భిషేకం, మంగళహారతి మంత్రపుష్పం, దాదాపు 200 మంది అయ్యప్ప స్వాములు భక్తులకు అన్నదానము కార్యక్రమాన్ని శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## బోప్పాపూర్ చెన్నకేశవ ఆలయంలో హైమాస్ లైట్ ఏర్పాటు

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సొంత ఖర్చులతో

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో పురాతన చెన్నకేశవ శివ ఆలయంలో గత నెలలో ఆలయ పున ప్రతిష్ఠ నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తాను చదువుకున్న గ్రామంలో ఐ మాస్ లైట్ కొరకు తన స్నేహితులు దృష్టికి తీసుకువెళ్లగా తన సొంత ఖర్చులతో ఆలయం ముందు ఐమాక్స్ లైట్ ఏర్పాటుచేసి తన భక్తి చాటుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బోప్పాపూర్ గ్రామస్తులు తన తోటి స్నేహితులు ఏర్పాటుకు సహకరించేందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం రోజున ఐమాక్స్ లైట్లు ఆలయ పెద్దలు, గ్రామస్తులతో వెలిగించారు పలువురు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరుస కృష్ణ హరి, బుచ్చిరెడ్డి, వసంత్ కుమార్, ఎల్లారెడ్డి, కిషన్ రెడ్డి, నరసింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్ నవంబర్ 16 ( ప్రజాజ్యోతి )**



ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదలకు సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ చెప్పారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో పెరుక శివాని అనే లబ్ధిదారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలు డబుల్ బెడ్ రూమ్ నోచుకోలేదన్నారు. పేదలకు ఇళ్లు మంజూరు చేయాలన్న ధ్యా సే ఆ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడం, ఆ ఇళ్ల గృహప్రవేశాలు పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ పూజల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రమేష్ కొత్త రాజిరెడ్డి, అబ్దుల్ రజాక్, చిరుతల యాదగిరి, గుంటి మల్లేశం, పెంట వినోద్ తదితరులు పాల్గొన్నారు

## గూడెం గ్రామంలో పురాతన శివాలయం జీర్ణోద్ధరణ ప్రారంభం

**ముస్తాబాద్, నవంబర్ 16( ప్రజా జ్యోతి ):**



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఉన్న పురాతన శివాలయం జీర్ణోద్దరణ పనులను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల అనంతరం గ్రామ పెద్దలు మరియు భక్తులు కలిసి జీర్ణోద్ధరణ కార్యక్ర మాన్ని మొదలు పెట్టారు. ప్రాచీన దేవాలయ పరిరక్షణ కోసం గ్రామ పెద్దలు, దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందజేసి సేవాభావాన్ని చాటుకున్నారు. శివాలయ పునరుద్దరణ పనులు వేగంగా పూర్తి చేసి భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రుద్రమణి, కాంగ్రెస్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్ రావు, విద్యాసాగర్ రావు, శ్రీనివాసరావు, ఎల్లా గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ డే శుభాకాంక్షలు తెలిపిన ముస్తాబాద్ మండల నాయకులు

**ముస్తాబాద్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)**



ప్రెస్ డే సందర్భంగా ప్రజల సమస్యలను, వారి అభిప్రాయాలను, సమాజంలో జరుగుతున్న మార్పులను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకు వస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్రజా జ్యోతి ముస్తాబాద్ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మీడియా ప్రజాస్వామ్యానికి బలమైన స్థంభం. గ్రామీణ సమస్యలు, ప్రజా ఇబ్బందులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ఏ అంశమైనా నిర్భయంగా ప్రజల దృష్టికి తీసుకువచ్చే పాత్రను మీడియా సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ప్రజలు మరియు ప్రభుత్వాల మధ్య సమాచార సేతువులుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు అపూర్వమైనవి. సమయాన్ని, సౌకర్యాలను పక్కనపెట్టి 24 గంటలూ ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల అంకితభావం అభినందనీయం. ఈ ప్రెస్ డే సందర్భంగా అన్ని మీడియా మిత్రులకు ప్రజా జ్యోతి ముస్తాబాద్ పత్రిక తరపున, శుభాకాంక్షలు తెలియజేశారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చొప్పదండి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన అక్షయ్,విష్ణులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రు. 5,000 ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే సహకారంతో వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుని అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**చొప్పదండి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన సూర విజయ్ (27) మృతి చెందిన విషయం విధితమే. కాగా మృతుని కుటుంబం పేదరికంలో ఉండడంతో బంధువులు అంత్యక్రియల ఆర్థిక సాయం కోసం రామకృష్ణ సేవా సమితిని సంప్రదించారు. స్పందించిన సేవ సమితి అధ్యక్షుడు కొప్పుల కనకయ్య రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి ఉపాధ్యక్షుడు శంకరయ్య, చెట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంథని కోర్టు ఇంచార్జ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పద్మజ



**గోదావరిఖని , నవంబర్ 16(ప్రజా జ్యోతి)** మంథని కోర్టు ఇంచార్జ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా గోదావరిఖనికి చెందిన చెలికల పద్మజ నియమితులయ్యారు. గోదావరిఖని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులోఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వర్తిస్తున్నచెలికల పద్మజ కొన్ని నెలలుగా అడిషనల్ జిల్లా కోర్టు గోదావరిఖనిలో ఇంచార్జ్ ఆడిషన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్నారు.డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ 167/12/2020 ప్రకారం చెలికల పద్మజను మంథని అసిస్టెంట్ సెషన్స్ కోర్టుఇంచార్జీగా నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.బాధ్యతలు స్వీకరించిన పద్మజ కోర్టులో ప్రభుత్వం తరఫున కేసులు వాదించనున్నార ు.కాగాతన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబు,ఎమ్మెల్యే మక్కాన్ సింగ్,టీపీపీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాశ్ కు పద్మజ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి



**కొనరావుపేట:నవంబర్.16(ప్రజా జ్యోతి** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామనికి చెందిన కొడుకుల సిద్దయ్యా అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందగా సిఎంఆర్ నిధుల ద్వారా మంజూరైన 23 వేల ఐదు వందల రూపాయల చెక్కును పల్లిమక్త బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్నా అనిల్ కుమార్ లబ్ధిదారునికి అందచేశారు

## హాలో మాల, చలో డిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



**చొప్పదండి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):** రాజ్యాంగం హక్కుల సాధన సభ, నవంబర్ 26న జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అధ్యక్షతన హాలో మాల,చలో డిల్లీ లో నిర్వహించే కార్యక్రమం పోస్టర్ ను ఆదివారం చొప్పదండి లో మాలమహానాడు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి కునమల్ల చంద్రయ్య ఆవిష్కరించారు. దేశాన్ని పాలిస్తున్న పాలకులు సనాతధర్మం పేరిట ఎస్సీ,ఎస్టీ,బి సీ లకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ జరుపుతున్న దాడులు,హత్యలు,అకృత్యాల పై మాలమహానాడు పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ట మనోహర్,ఉపాధ్యక్షుడు కళ్ళెం రాజు,పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్,యూత్ అధ్యక్షుడు కాయిత సాయికృష్ణ,కట్టోకోల లక్ష్మణ్,బత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి "అథ్లెటిక్స్" లో జాతీయస్థాయికి ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ బొప్పాపూర్ పాఠశాల చెందిన విద్యార్థి పెద్దూరు అమర్ అండర్ 14 అథ్లెటిక్స్ లో అజం ఖాన్ స్టేడియంలో జరిగిన పోటీలో జాతీయ స్థాయికి ఎన్నికైనట్టు బొప్పాపూర్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అక్బర్ తెలిపారు .అతనికి మెమొంటో మెడల్ అందజేశారు .విద్యార్థి పెద్దూరి అమరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుమాలతి ,ఎంఈఓ కృష్ణ హరి ,ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, బాలయ్య రమేష్, భాస్కర్, రామ్ మనోహర్ ,శ్రీనివాస్ శర్మ ,రమేష్, సి ఆర్ పి చంద్రయ్య ఉ,పేందర్ విద్యార్థులు విద్యార్థులు అభినందించారు

## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కొలిపాక సారయ్య



**రామగిరి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా కార్యవర్గం ఎన్నికలు శనివారం రామగిరి మండలం సెంటనరి కాలనీలోని శ్రీపాద భవన్%-%ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అన్ని పదవులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాయి. జిల్లా అధ్యక్షుడిగా కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శిగా పరికిపండ్ల కోటేశం, కోశాధికారిగా కొలిపాక నగేష్ ఎంపికయ్యారు. సహాధ్యక్షులుగా గౌడ ఆంజనేయులు, తాటిపాముల రమేష్, ఉపాధ్యక్షులుగా బండి శ్రీనివాస్, తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శిగా పెండెం సత్యనారాయణ, సహాయక కార్యదర్శులుగా వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కుడిక్యాల హరీష్, కార్యాలయ కార్యదర్శిగా చింతకింది రమేష్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతిప్రజ్వలనం చేసి, పద్మశాలీయుల ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయుని చిత్ర పటానికి పూలదండలు సమర్పించి నమస్కరించారు. అనంతరం ఎన్నికల అధికారి సంఘ విధివిధానాలు, కార్యాచరణపై సభ్యులకు వివరణ ఇచ్చారు. సభ్యుల సూచనలు, అభిప్రాయాలు తీసుకున్న అనంతరం ఎన్నికల తుది జాబితాను ప్రకటించి కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల ఓదెలు, దోమల లక్ష్మిపతి సహా పలువురు పద్మశాలి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా కమ్మవారి వనభోజనాలు

రామగిరి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) : కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ సానా గార్డెన్‌లో కమ్మవారి వనభోజనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కమ్మ సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో గోదావరిఖని, సెంటినరీ కాలనీ, 8వ ఇంక్లైన్ కాలనీ, ప్రశాంత్ నగర్, మంథని మారుతీనగర్ తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డ 300 కుటుంబాలకు చెందిన వారు హాజరయ్యాయి. చిన్నారుల నృత్యాలు కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పలువురు రిటైర్డ్ కమ్మ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబాలు సంప్రదాయంగా కలిసి సహబంతి విందు ఆస్వాదించారు. ఆటపాటలు, జంటల పరిచయాలు, వినోద కార్యక్రమాలతో వేదిక సందడిగా మారింది. ఈ సందర్భంగా సానా



రామకృష్ణారెడ్డిని కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కమిటీ ప్రతినిధులు శ్రీనివాసరావు, మన్నె రవి, కంటపూడి రామకృష్ణ, సూర్యదేవర వెంకటేశ్వరరావు, జ్యోతి, శివరామకృష్ణ, యార్లగడ్డ రాంబాబు, భాను ప్రసాద్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీలు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలే

### - రన్ ఫర్ జస్టిస్‌లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**రామగిరి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో రామగిరి రాణిరుద్రమదేవి స్టేడియం నుంచి పన్నూర్ సెంటర్ వరకు నిర్వహించిన రన్ ఫర్ జస్టిస్ లో ఆయన పాల్గొన్నారు. బీసీ సమాజం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయబద్ధమైన రిజర్వేషన్లు కోరుకుంటోందని, ఇది వారి హక్కు, ఆకాంక్ష అని మధూకర్ చెప్పారు. దేశాన్ని ఎక్కువకాలం పాలించిన పార్టీలు రాజ్యాంగ స్ఫూర్తిని అర్థం చేసుకోలేదని విమర్శించారు. అంబేద్కర్ పేరు చెప్పుకునే కాంగ్రెస్, బీజేపీకి నిజంగా రాజ్యాంగం పట్ల గౌరవం ఉంటే వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ముందు బీసీలకు ఉద్యోగ, విద్య, రాజకీయ, వృత్తి ఆధారిత రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ మానిఫెస్టోలో చెప్పి ఇప్పుడు నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. కాకా కలేల్కర్ కమీషన్‌ను ఎలా పక్కన పెట్టారో, ఇప్పుడు మానిఫెస్టోను కూడా అలాగే అవమానించారని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లు లేకుండా మరోసారి ఎన్నికలకు వెళితే బీసీ సమాజం ఊరుకోదని హెచ్చరించిన మధూకర్, బీసీ హక్కుల కోసం కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో ఉన్న బీసీ నేతలు కూడా జేఏసీతో కలిసి ముందుకు రావాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**వేములవాడ, నవంబర్ 16, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన గుర్రం దుర్గయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట పోతు అనిల్, రవి తదితరులు ఉన్నారు.



# జాగృతి జనం బాటను విజయవంతం చేయాలి

### తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్



గోదావరిఖని , నవంబర్ 16(ప్రజా జ్యోతి)
తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపడుతున్న జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం గోదావరిఖని తిలక్ నగర్ హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సమస్యలపై తన గొంతును వినిపిస్తూ వాటికి పరిష్కార మార్గాన్ని చూపిస్తున్న ఈ యాత్ర డిసెంబర్ 3,4 తేదీలలో పెద్దపల్లి జిల్లాకు చేరనుందన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని జాగృతి నాయకులు,కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొదాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్,మహిళా జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి,క్రమశిక్షణ చైర్మన్ దండెం ఆనంద్ ,సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి రాజు, సాంస్కృతిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు అందె సదానందం,సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మున్నా,జిల్లా యూత్ అధ్యక్షులు బొల్లం భూమేష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు హారిక,నాయకులు సలేంద్ర కొమురయ్య, సకినాల ప్రతాప్,బొంకూరి ఐలయ్య,తోట హరీష్,బొగ్గుల సాయి,ఆవుల రాజేష్,రాజిరెడ్డి,సాయి కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

# డబ్ల్యూజెఐ సంయుక్త కార్యదర్శిగా సదానందం

మానకొండూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)
వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజెఐ)బిఎంఎస్ అనుబంధ సంఘం కరీంనగర్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా మానకొండూర్ మండలం ఖాదర్ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కీసరి సదానందం (మన తెలంగాణ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కరీంనగర్ సప్తగిరి కాలనీలోని ఓ బంకెట్ హాలులో ఆదివారం డబ్ల్యూజెఐ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.సమావేశం అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికలో సదానందం ను జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా



ఎన్నుకున్నట్లు తెలిపారు.తన ఎన్నికకు కృషి చేసిన డబ్ల్యూజెఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్,అనిల్ దేశాయ్,యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ గుప్తా,జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథ్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు మొగురం రమేష్,ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ గౌడ్,జిల్లా కోశాధికారిచిట్టుమల్ల మహేంద ర్,టి. సత్యనారాయణ, యూనియన్ నాయకులకు ఈ సందర్భంగా సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

# జోరుగా గంజాయి దందా

### మత్తులో యువత చిత్తు - ప్రజల్లో ఆందోళన - పోలీసు అధికారులు అరికట్టాలి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,( ప్రజా జ్యోతి) నవంబర్ 16:
జిల్లాలో గంజాయి అక్రమ దందా రోజు రోజుకు పెరుగుతోంది. గ్రామాలు, పట్టణాలు, ఒకటేమిటి గంజాయి వినియోగం, రవాణా, విక్రయం కొత్త కర్కోటకంగా మారి సమాజాన్ని వేధిస్తోంది. ముఖ్యంగా యువత గంజాయి మత్తులో చిత్తుగా పడిపోతుండటంపై తల్లిదండ్రులు, విద్యావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**యువతలో పెరుగుతున్న వ్యసనం**

పోలీసుల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన దాడుల్లో గంజాయి సాచెట్లు, బండిళ్లు, హుక్కా మిక్స్‌లు భారీగా స్వాధీనం అయ్యాయి. 16%-%25 ఏళ్ల మధ్య వయసున్న యువకుల్లో గంజాయి వినియోగం ఎక్కువగా పెరుగుతుండటం ఆందోళనకరం.
స్కూల్%-%కాలేజీ పరిసరాల్లో కూడా మత్తు పదార్థాలు విక్రయించబడుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది నిరుద్యోగ యువకులు డబ్బు కోసం నేర నెట్వర్క్‌లకు చేరి స్వయంగా సప్లయర్లుగా మారిపోతున్న దృశ్యాలు అధికారులు గుర్తించారు.

**అక్రమ రవాణా రూట్లపై కటకటాలు**

తెలంగాణ%-%ఒడిశా మార్గాల్లో గంజాయి స్మగ్లింగ్ పెరగడంతో పోలీసులు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అడవి మార్గాలు, గోదావరి ఎడారి ప్రాంతాలు, హైవే బైపాస్‌లు రవాణా కోసం ప్రధాన మార్గాలుగా మారాయి.
జిల్లాలో కొందరు మధ్యవర్తులు చిన్న చిన్న యువకులను 'బ్యాగ్



తీసుకెళ్లి రా' పేరుతో ఉపయోగిస్తున్నట్లు విచారణలో బయటపడింది.

**సమాజానికి పెరుగుతున్న ముప్పు**

గంజాయి మత్తులో యువకులు రోడ్డు ప్రమాదాలు, చిన్నచిన్న గొడవలు, ఆస్తి ధ్వంసాలు, కుటుంబ కలహాలకు దారితీయడం రోజువారీ వార్తగా మారింది. వైద్య నిపుణులు దీర్ఘకాలంగా గంజాయి వాడితే మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని చెబుతున్నారు.
ఈ ప్రమాదాన్ని సమాజం నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత చేదు దిశగా వెళ్లే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

**పోలీసుల కఠిన చర్యలకు ప్రజల డిమాండ్**

సమాజ శ్రేయస్సు కోసం గంజాయి విక్రయం, రవాణా, నిల్వ చేస్తున్న వారిపై పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అంతేకాదుపాఠశాలలు, కాలేజీలు, బస్తీల్లో మత్తు నిరోధక ప్రచారాలు, కౌన్సెలింగ్ శిబిరాలు ఏర్పాటు చేసి యువతను దారిదోరికకుండా మార్గనిర్దేశం చేయాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**సమాజంపోలీసులుప్రభుత్వం కలిసి పనిచేయాల్సిన సమయం**

అక్రమ దందాను అరికట్టడానికి కేవలం పోలీసులు మాత్రమే కాదుప్రజలు కూడా సమాచారం అందించి, సమాజాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.అక్రమ దందా నిలిపివేస్తేనే యువతను మత్తు బారిన పడకుండా భవిష్యత్తును కాపాడవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# పాము .కరిచి. ఉప సర్పంచ్. సుధా టి.కరుణాకర్ రావు. తల్లి. రమ.మృతి.

కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 15. (ప్రజా జ్యోతి)



కాల్వ శ్రీరాంపూర్. మండల. కేంద్రానికి. చెందిన. సుధాటి. రమ. ఉప సర్పంచ్. కరుణాకర్ రావు. తల్లి. ఆదివారం. ఉదయం పొలం వద్ద.గడ్డి . కోస్తుండగ. విష. సర్పం .కాటు. వేయడంతో .మృతి .చెందింది. అందరితో. ఆప్యాయతగా. ఉండి. మృతి .చెందిందని. గ్రామస్తులకు .తెరవడంతో. గ్రామంలో .విషాద .ఛాయలు. అలుముకున్నాయి. ఆమెను. కడసారి .చూసేందుకు. గ్రామస్తులు . తండోప.తండలుగా. తరలివస్తున్నారు.

# ఆర్యవైశ్య వన భోజనాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



వేములవాడ, నవంబర్ 16, (ప్రజాజ్యోతి):
వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం కార్తిక మాస వన భోజనాలు నిర్వహించారు. ఈ వన భోజనాలలోరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మమేకమై, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు వేదోఆశీర్వచనం అందించారు.స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని వేడుకొన్నారు.

# రాజన్న ఐస్ క్రీమ్ పార్లర్

### ప్రజల ఆదరణ పొందాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, నవంబర్ 16, (ప్రజాజ్యోతి):
వేములవాడ పట్టణంలోని శ్రీ బద్ది పోచమ్మ వీధిలోని పాత కూరగాయల మార్కెట్ కు వెళ్ళే దారిలో శ్రీ రాజన్న ఐస్ క్రీమ్యూ పార్లర్ ను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లర్ యజమానాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజన్న ఐస్ క్రీమ్ పార్లర్ ప్రజల ఆదరణ పొందాలని కోరుకున్నారు. ఐస్ క్రీమ్ ప్రియులకు రుచి, నాణ్యతతో కూడిన ఐస్ క్రీమ్ లను అందించాలనే సంకల్పంతో పార్లర్ స్థాపించడం అభినందనీయం అన్నారు.వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన ఐస్ క్రీం పార్లర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్టు కు లక్ష విరాళం



**వేములవాడ, నవంబర్ 16, (ప్రజాజ్యోతి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం కనగర్తికి చెందిన అండెం పరమేశ్వర్ రెడ్డిఆదివారం దర్శించుకునేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగారాజన్న ఆలయ ట్రస్టుకు ఆయన తండ్రిఅండెం శంకర్ రెడ్డి జ్ఞాపకార్థం లక్ష రూపాయల విరాళం ఆలయపర్యవేక్షకులు సంజీవరావుకు అందజేశారు.

# జై తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెల సంపత్

**ఎలిగేడు నవంబర్ (16) ప్రజా జ్యోతి):**



ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామానికి చెందిన మద్దెల సంపత్ ను పెద్దపల్లి జిల్లా జై తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న నల్లల కనకరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్దెల సంపత్ మాట్లాడుతూ అన్ని మండల కేంద్రాలలో మాల మహానాడు కమిటీలను వేసేందుకు పూర్తి బాధ్యతలు అప్పగించారని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు. మాల సామాజిక వర్గంలోని నాయకులు కార్యకర్తలు ప్రజలను సమన్వయపరిచి సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకానికి సహకరించిన మాల మహానాడు నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# అందెశ్రీకి చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులతో నివాళులు

**ధర్మారం,నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్):**



ప్రముఖ గాయకుడు అందెశ్రీకు ధర్మారం మండలంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి,కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజాసాంస్కృతిక వైభవాన్ని తన గానంతో ప్రతిధ్వనింపజేసిన ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అని అన్నారు.' 'అందెశ్రీ గారి స్వరంలో తెలంగాణ నేల ధ్వనించేది.ఆయన పాటలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఆయన మరణం తెలుగు సాంస్కృతిక రంగానికి పెద్ద లోటు" అని పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్నీ ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లిస్వామి బీజేపీ మండల కార్యదర్శి దేవి రాజలింగు,ఎమ్మార్పీఎస్ ధర్మారం మండలం కో కన్వీనర్ నేరువట్ల అభిలాష్,సాంస్కృతిక కళామండలి పెద్దపల్లి జిల్లా నాయకులు పిట్టల రమేష్,పోలవేని శ్రీనివాస్,జగిత్యాల్ జిల్లా టిపిసిసి సింగర్ కండ్లె అంజన్న,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ ప్రజల 20 ఏళ్ల నిరీక్షణకు తెర

**- ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి**

**నారాయణపూర్ భూనిర్వసితులకు రూ. 23.50 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం.**

**హర్షం వ్యక్తం చేసిన నారాయణపూర్, మంగపేట, చెర్లపల్లి(ఎన్) గ్రామస్తులు.**

**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ప్రజలు కాంగ్రెస్ నేతలు.**




**గంగాధర ప్రతినిధి నవంబర్ 16:(ప్రజా జ్యోతి)**
ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ లో భాగంగా నారాయణపూర్, మంగపేట, చర్లపల్లి(ఎన్ ) గ్రామాలకు చెందిన వారి భూములు, ఇండ్లు ముంపునకు గురయ్యాయి. భూనిర్వాసితుల 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. రాష్ట్ర ప్రభుత్వం 23.50 లక్షలు రూపాయలను శనివారం మంజూరు చేసింది. దీంతోగంగాధర మండలం మధురనగర్ చౌరస్తా లో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు నారాయణపూర్ భూనిర్వాసితులు మరియు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో నిర్లక్ష్యం వహించడంతో పరిహారం కోసం నిర్వాసితులు 20 ఏళ్లు నిరీక్షించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపూర్ భూనిర్వాసితులకు పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇవ్వగా, ఇచ్చిన హామీ ప్రకారం నారాయణపూర్ ముంపు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీసుకువెళ్లి...పరిహారం అందించేందుకు కృషి చేశారు. గత ఫిబ్రవరి మాసంలో ఉత్తంకుమార్ రెడ్డిని స్వయంగా నారాయణపూర్ గ్రామానికి వేసుకువెళ్లి ప్రజల సమస్యను ప్రత్యక్షంగా తెలియజేశారు. ఎమ్మెల్యే సత్యం కృషికి స్పందిస్తూ...ప్రభుత్వం భూనిర్వాసితులకు పరిహారం అందించడం కోసం రూపాయలు 23.50 కోట్లు మంజూరు చేసింది. దీంతో నారాయణపూర్, మంగపేట, చెర్లపల్లి(ఎన్) గ్రామాల్లో ముంపు బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,బుచ్చన్న, రామిడి రాజిరెడ్డి,బుర్గ గంగన్న, సాగి అజయ్ రావు,సత్తు కనుకయ్య,కర్ర విద్యా సాగర్,తోట సంధ్య ,కవిత,వేముల అంజి,బాపు రెడ్డి,మేర్జ కొండయ్య, స్వామి,దికొండ మధు ,నగేష్,కొల ప్రభాకర్,మ్యాక వినోద్, మహేష్,గంగివేణి నవిన్, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సత్తన్నకు రుణపడి ఉంటాం: నారాయణపూర్ భూనిర్వసితులు**

20 ఏళ్లుగా వేచిచూస్తున్న భూనిర్వసితులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భూ నిర్వసితులు మాట్లాడుతూ...సత్యం నారాయణపూర్ గ్రామానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నిధులు మంజూరు చేయించారు. ప్రజా సమస్యలను, అర్థం చేసుకొని, ప్రజల కోసం నిత్యం శ్రమించి నిధులు మంజూరు చేయించిన సత్యం కు రుణపడి ఉంటామన్నారు.


**ప్రజా పక్షపాతి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం: మనోహర్**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన హామీ ప్రకారం నారాయణపూర్ భూనిర్వసితులకు నిధులు మంజూరు చేయించి, హామీని నిలబెట్టుకున్నరాన్నారు. గంగాధర మండల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారు అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి ప్రజా పక్షపతి సత్యం అని కొనియాడారు.

# రాష్ట్రపతి అవార్డు గ్రహీత మని సాయివర్మకు ప్రభుత్వ విప్ అభినందన

## ముఖ్యమంత్రితో కల్పిస్తానని హామీ

**వేములవాడ, నవంబర్ 16, (ప్రజాజ్యోతి):**
వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన యువకుడు మని సాయి వర్మను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం అభినందించారు. నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగపల్లి మల్లేశం-భాగ్య దంపతుల కుమారుడైన మని సాయి వర్మ ప్రస్తుతం సీఎమ్ఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) స్వచ్ఛంద సంస్థలో చేరి, సమాజ సేవలో చేసిన అద్భుత కృషికి గుర్తింపుగా ఢిల్లీలోని రాజ్ భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ?ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మని సాయి వర్మ ఆదివారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సాయి వర్మను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. యువత మని సాయి వర్మను స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్రానికి మరెన్నో



అవార్డులు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ?అంతేకాక, రాష్ట్రపతి అవార్డు అందుకున్న మని సాయి వర్మకు మరింత ప్రోత్సాహం అందించేందుకు, మరికొద్ది రోజుల్లోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు

# అనువాద కర్త, శంకరయ్య దంపతులకు సన్మానం

**చొప్పదండి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):**
అదిలాబాద్ లోని శ్రీ గోపాలకృష్ణ మఠంలో శ్రీ శంకర విరాజిత భజగోవిందం పుస్తకావిష్కరణ సందర్భంగా సంస్కృతము నుండి



తెలుగులోకి అనువదించిన గురుదాస శంకరయ్య, నాగమణి దంపతులను కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన అయ్యప్ప దీక్ష స్వామి, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యురాలు దండే రమాదేవి, రవీందర్ దంపతులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాధు సత్సంగ్ నిర్వహించారు.

# రోడ్డు భద్రత మాదక ద్రవ్యాల పై అవగాహన

## ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి



**కొనరావుపేట: నవంబర్.16(ప్రజా జ్యోతి**

రోడ్డు భద్రత మాదక ద్రవ్యాల తో బంగారు భవిష్యత్ నాశనం చేసుకొని, మీ మీద ఆధారపడిన కుటుంబాన్ని రోడ్డున పడేయవద్దని కోనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి సూచించారు. కోనరావుపేట మండలం లోని నిజామాబాద్ గ్రామ పరిధిలో ని చాంద్ నగర్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాలు, డయల్ 100 వినియోగంపై కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక ప్రాణాలు కోల్పోతున్నారని ఇది నేరంగా పరిగణించబడుతుందని, వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఓవర్ స్పీడ్, మొబైల్ ఫోన్ వాడకాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.ప్రజలందరు పోలీసులతో సహకరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించగలరని కోరారు. గంజాయి, హషీష్, హెరాయిన్, బ్రౌన్ షుగర్ వంటి మాదక ద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తాయన్నారు. డ్రగ్స్ వినియోగం నేరం మాత్రమే కాకుండా, కుటుంబం, భవిష్యత్తు రెండింటినీ నాశనం చేస్తుందన్నారు.ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నారని లేదా వినియోగిస్తున్నారని గమనించినవారు తక్షణమే డయల్ 100 లేదా 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 చేయడం ద్వారా వెంటనే పోలీసుల సహాయం పొందవచ్చన్నారు.ఈ నంబర్ ద్వారా బ్లూ కోల్ట్స్ నిర్దేశిత ప్రదేశానికి తక్షణమే చేరుకుంటుందని,గొడవలు, చోరీలు, మహిళలపై వేధింపులు, అనుమానాస్పద వ్యక్తుల కదిలికలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.తప్పుడు సమాచారం ఇవ్వడం,మద్యం మత్తులో 100 డయల్ చేసి పోలీస్ ల సమయాన్ని వృథా చేయడం నేరంగా పరిగణిం చబడుతుందని,వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

# పత్రికలే సమాజ అభివృద్ధికి మూల స్తంభాలు

## ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు

**ఎలిగేడు నవంబర్ (16) (ప్రజా జ్యోతి)**

సమాజ అభివృద్ధికి మూల స్తంభాలని ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండల కేంద్రంలోని జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా పాత్రికేయులందరి ఘనంగా సన్మానించి మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు మాట్లాడుతూ. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టులు చేస్తున్న కృషిని, త్యాగాన్ని ప్రశంసించారు. పత్రిక జర్నలిస్టులకు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ, ప్రజలను నిత్యం చైతన్య పరుస్తున్న జర్నలిస్టులను సమాజం ఎప్పుడు మర్చిపోవద్దు అన్నారు. సమాజంలో జర్నలిస్టులపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు దాడులను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. జర్నలిస్టులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటూ



వారిని అన్ని విధాలుగా అండదండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, కొండ తిరుపతి గౌడ్, పెద్ది సమ్మయ్య,తానిపర్తి వెంకటేశ్వరరావు, నాయకులు కప్పల ప్రవీణ్, బాపయ్య, రాజయ్య, మహేందర్, కనకయ్య, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాసం



**కథలాపూర్, నవంబర్ 16(ప్రజాజ్యోతి):**

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇళు ్ల పూర్తి చేసుకున్న పెంటల బుజ్జమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా బుజ్జమ్మకు నూతన వస్త్రాలు కానుకగా అందజేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులను స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది ఇళ్లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ విజయానికి కృషిచేసిన మండల కాంగ్రెస్ నాయకులను అభినందిస్తూ రాబోయే స్థానిక సంస్థల్లో అదే ఉత్సాహంతో పార్టీ గెలుపుకు కృషి చేయాలని మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలాంటూ వారితో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ తోట్ల అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఎంపీటీసీ పులి శిరీష హరిప్రసాద్, సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ, వెగ్యారపు శ్రీహరి, లింగా గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో పీపీ కొంపల్లి వెంకటయ్య

**వేములవాడ, నవంబర్ 16, (ప్రజాజ్యోతి):**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మహబూబాబాద్ జిల్లా పాక్సో కోర్టుకు చెందిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి వెంకటయ్య- శ్రీదేవి దంపతులు ఆదివారందర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం ఆలయ అర్చకులు వారికి వేదోక్తంగా ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# తులసి దామోదర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేడిపల్లి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)**



జగిత్యాల జిల్లా బీమారం మండలం లో ని రంగాపూర్ గ్రామంలో ఆదివారం రోజు వాసుదేవ ఇండస్ట్రీ బైల్ రైస్ మిల్ అధ్యక్షులు బొంగోని రాజా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తులసి దామోదర కళ్యాణ మహోత్సవం,కార్తిక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం కార్తిక మాస వనభోజనాలలో పాల్గొన్నారు.స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మేడిపల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుందారపు జలంధర్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, అంగడి ఆనంద్, శ్రీపతి దామోదర్, రావు శ్రీనివాసరావు మారుతి గౌడ్ పుల్లూరి దేవయ్య, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు




**జగిత్యాల ప్రతినిధి,నవంబర్16,ప్రజాజ్యోతి..**

మత్తులో వాహనాలు నడపడం చట్ట విరుద్ధమే కాకుండా, సమాజానికి తీవ్ర ముప్పు అని,డ్రంకన్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ విధానంతో కఠిన చర్యలు ఉంటాయని,ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. గడిచిన 10 నెలల్లో జిల్లా వ్యాప్తంగా 8686 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304-%××% ఐ పి సి సెక్షన్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు, జిల్లా లో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిరంతరం జరుగుతాయని, డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శన



**కొడిమ్యాల,నవంబర్ 16,(ప్రజాజ్యోతి):**
మండలంలోని అప్పారావుపేట,కొడిమ్యాల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డీవో రఘువరన్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కొనుగోలు వివరాలు,తేమశాతం,లోడింగ్ తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకోవడం జరిగింది.సివిల్ సప్లై అధికారులతో రైస్ మిల్లుల గురించి మాట్లాడారు.ఆయన వెంట ఏపియం మల్లేశం,సీసీ వీర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం



**కొడిమ్యాల,నవంబర్ 16,(ప్రజాజ్యోతి):**
జాతీయ పత్రిక దినోత్సవాన్ని మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులు అని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చొక్కాల మహిపాల్,గౌరవ అధ్యక్షుడు బూర్ల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్లగట్ట గంగాధర్,సభ్యులు యం.డీ రఫీ,కొల్లూరి రవీందర్,బర్ల నరేష్,గుండు రాజ్ కుమార్,కొండూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



**కొడిమ్యాల,నవంబర్ 16,(ప్రజాజ్యోతి):**
ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలోని రైతులు ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు.మార్కెట్ కు పంట తీసుకొచ్చిన కొనుగోళ్లు జరగకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాస్తారోకో వల్ల రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.విషయం తెలుసుకున్న ఎమ్మార్వో కిరణ్ కుమార్ ధర్నా చేస్తున్న రైతులను శాంతింపజేశారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చోరికి కుట్ర

**ఓటు చోరీ నీ అరికట్టాల్సిన బాధ్యత జిల్లా అధికారుల పై ఉంది**

**ుమాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్, నవంబర్ 16,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి ప్రత్యేకత ఉంది ఉమ్మడి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాల అందరికీ ఇల్లు కల్పించాలని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నూకపల్లి లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి తో పాటు 100 ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు సేకరించి 4000 మందిని గుర్తించి.ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, యధావిధిగా నిర్మాణం పూర్తి చేసి ఉంటే 4000 మంది సొంత ఇంటి యజమానులు అయ్యేవారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మౌలిక వసతులు త్రాగునీరు కు రూ.14.5 కోట్లు, రోడ్డు,విద్యుత్, సౌకర్యాల కోసం రూ.18 కోట్లు కేటాయించారు. జగిత్యాల మున్సిపాలిటీ లో రెండు వార్డులు అదనంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించి, పౌరుల సౌకర్యం కోసం రెండు వార్డులు 49,50 మంజూరు చేశారు.లబ్ధిదారులు తక్షణమే ఇళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ప్రజాపాలనలో విజ్ఞప్తి ప్రజావాణి లో విజ్ఞప్తి చేసుకున్న వారిలో 530 మందికి కేటాయించారు. తాత్కాలికంగా ఉన్న వార్డు ఓటరు లిస్ట్ నుండి తొలగించి, ఇల్లు కేటాయించిన 3500 లబ్ది దారులను వారి ఇళ్ల లోకి తరలించాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది.240 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారు నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో 3500 లబ్ధిదారులు సుమారు 10 వేల ఓటర్లు ఉన్నారు.జగిత్యాలలో 50 వార్డుల్ ఒక్కో వార్డులో 200 ఓట్లు ఉండే అవకాశం ఉంది ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మున్సిపల్ ఎన్నికల్లో కుట్ర కొనసాగుతుంది. డెడ్లైన్ ఏర్పాటు చేసి, ఇళ్ల లోకి చేరలేని వారి ఇళ్లు నిజంగా ఇళ్లు లేని వారికి కేటాయించే అవకాశం ఉంటుంది.స్థానికంగా కళ్లకు కట్టినట్లు ఓటు చోరీ కనపడుతుంది.నూకపల్లి డబుల్ బెడ్రూం పథకం ఏటీఎం గా మారింది.రాజకీయ నాయకులకు రాజకీయంగా, ఆర్థికంగా ఏటీఎం గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చోరీ కుట్ర తో లబ్ది పొందే వారు ఎవరు. ఓటు చోరీ అరికట్టే బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉంది.లబ్ధిదారులు తాత్కాలికంగా ఉంటున్న ఓటు తరలించాలి లేదంటే ఎన్నికల ప్రక్రియను పరిహాసం చేసినట్టు అవుతుంది. అక్రమ ఇసుక రవాణా బెల్ట్ షాపు లా మారింది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారుల పై ఉంది.అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారుల పై ఉంది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సమస్యలు పేరుకుపోయినా చర్యలు మాత్రం శూన్యం

**- గుంతలమయంలో రోడ్లు - ఐదేళ్లుగా ఖాళీ ఉన్న బిల్ కలెక్టర్ పోస్ట్**

**- నిధులు లేక ఆగిపోయిన మహిళా సంఘ భవనం**



**మల్లాపూర్ నవంబర్ 16,ప్రజాజ్యోతి :**
మండలంలోని మొగిలిపేట గ్రామం అభివృద్ధి పేరుతో సంవత్సరాలు గడుస్తున్నా, ప్రజలకు ఉపశమనం కలిగించే ఒక్క పని కూడా సాగకపోవడంతో గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సమస్యల నిలయంగా మొగిలిపేట గ్రామం ఉన్నప్పటికీ పరిష్కారం మాత్రం కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు.రోడ్లు బాగాలేక ఇండ్లలోకి దుమ్ము చేరుతున్నప్పటికీ శాఖ అధికారులు ఆవైపు చూడడం లేదని, గ్రామపంచాయతీలో సిబ్బంది కొరతతో పనులు సక్రమంగా జరుగుతలేవని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఎవరూ పట్టించుకోని ఖాళీలు%ౌ% వేగంగా జరగని పంచాయతీ పనులు**

గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్ పోస్ట్ మూడేళ్లుగా ఖాళీ. అదేం చిన్న విషయం కాదు. పన్నులు, రికార్డులు, పథకాల అమలు అన్నీ సక్రమంగా సాగాలంటే ఈ పోస్టు కీలకం. అదేవిధంగా ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లేకుండా పథకాల పర్యవేక్షణ పూర్తిగా నీరసించింది. ఈ రెండు పోస్టులు లేక ప్రజల పనులు సంవత్సరాలుగా అట్టకెక్కుతున్నాయని గ్రామస్థుల ఆరోపణ ఉన్నాయి.

**కంప్యూటర్ లేని పంచాయతి%ౌ% డిజిటల్ యుగంలో మొగిలిపేట మాత్రం చీకట్లోనే**

ప్రభుత్వ కార్యాలయాలు డిజిటల్ వైపు అడుగులు వేస్తుంటే%ౌ% మొగిలిపేట పంచాయతీలో మాత్రం ఒక కంప్యూటర్ కూడా లేకపోవడం ప్రజల్ని ఇబ్బందుల్లో పడేసింది. ధృవపత్రం కోసం, పథకాల నమోదు కోసం, సర్వే వివరాల కోసం ప్రజలు ఇతర గ్రామాలకు తిరగాలి. గ్రామంలోనే చేయాల్సిన పని గ్రహాంతర ప్రయాణంలా మారిందని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రధాన రహదారి గుంతల మయం- ప్రమాదాలకు అడ్డా**

గ్రామం మీదుగా సాగాల్సిన ప్రధాన రహదారి గుంతలతో నిండి ప్రమాదాల బాటగా మారింది. వర్షం పడితే గుంతలు నీటితో నిండిపడి చిన్న చెరువుల్లా మారిపోతుండగా, ఎండలో దుమ్ము ఎగిసి ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. బైకులు, ఆటోలు నియంత్రణ కోల్పోయి జారిపడే పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు.చిన్న పిల్లలు, వృద్ధులు ఈ రోడ్డుపై నడవడమే ఓ రిస్క్‌గా మారింది. రోడ్డుపై ఇన్ని గుంతలు ఉన్నప్పటికీ రోడ్డు మరమ్మత్తులపై అధికారులు దృష్టి సారించలేదని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- మధ్యలోనే ఆగిపోయిన మహిళా సంఘ భవనం- పూర్తికాని పల్లె దవాఖాన**

మహిళలకు సౌకర్యంగా ఉండాల్సిన మహిళా సంఘ భవనం, గ్రామ ఆరోగ్యానికి ఉపయోగపడాల్సిన పల్లె దవాఖాన పనులు అర్ధాంతరంగా ఆగిపోయి నెలల తరబడి అలాగే ఉండిపోయాయి. “పనులు మొదలుపెట్టడం తెలిసింది..పూర్తిచేయడం మాత్రం ఎవరి బాధ్యత?” అని గ్రామస్థుల ప్రశ్నిస్తున్నారు.సమస్యలు కట్టలు తెంచుకుని వచ్చేస్తున్నా%ౌ%పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదు. ఈ పరిస్థితిని మార్చి, మొగిలిపేటకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు సంబంధిత శాఖల అధికారులను కోరుతున్నారు.

# సన్మార్గంలో నడిపించే శక్తి సంగీత, సాహిత్యాల సొంతం

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్




**జగిత్యాల టౌన్, నవంబర్ 16,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం వాణినగర్ లోని పుల్లూరి నారాయణ దాసు ఆశ్రమం ఆవరణలో సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ కలం స్నేహం అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో స్వర స్నేహం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సాధారణ వ్యక్తులను సైతం సంస్కార వంతులుగా తీర్చిదిద్దే శక్తి సంగీత, సాహిత్యాలకు ఉందని సాహితీవేత్తలు, కళాకారులను గౌరవించడం తమ బాధ్యత అని చెప్పారు.మహిళల్లో చైతన్యాన్ని నింపడానికి ఇలాంటి స్వర స్నేహం వంటి ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.దేశ సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాలని అన్నారు. మహిళల్లో,పిల్లలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సంగీత నాట్యరంగంలో వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం సంగీత సాహిత్య రంగంలో విజేతలను ప్రకటించి, విజేతలకు మెమోంటోలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య రాయికల్ ఎమ్మార్వో నాగార్జున,అధ్యక్షురాలు మేడిపల్లి రాధా, గగడం రచన, సింగం పద్మ, కొండూరు శ్రీలత, భానుప్రియ,స్వర స్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ సభ్యులు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనైతిక కార్యకలాపాలు నిర్వహించిన అసిస్టెంట్ లైన్మెన్ల సస్పెండ్

**జగిత్యాల టౌన్, నవంబర్ 16,ప్రజాజ్యోతి**

జగిత్యాల సర్కిల్ టౌన్ - 1 సెక్షన్ కార్యాలయ ఓ %డ%యం స్టాఫ్ రూమ్ లో 2025 నవంబర్ 15 శనివారం ముగ్గురు అసిస్టెంట్ లైన్ మెన్లు ఏ. ప్రభాకర్,జి. బాలకృష్ణ ,వి. రాజశేఖర్ మందు పార్టీ చేసుకునట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయినందున వెంటనే ఆ ముగ్గురు అసిస్టెంట్ లైన్ మెన్లను సస్పెండ్ చేయడం జరిగిందని జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ గంగారాం తెలిపారు. సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 సర్కిళ్లలోని అన్ని సబ్‌స్టేషన్‌లు, విద్యుత్ సంస్థ కార్యాలయాలు లేదా సంస్థ ప్రాంగణంలో విధులు నిర్వహించే ప్రదేశలలో అనైతిక కార్యకలాపాలు,క్రమశిక్షణా విరుద్ధ చర్యలకు పాల్పడితే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఉద్యోగస్తులకు,సిబ్బందికి హెచ్చరిస్తున్నామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు.ఒక వేళా విధులకు సంబంధించి ఏవైనా ఉద్యోగి ప్రవర్తనా నియమాలను ఉల్లంఘించి అనైతిక చర్యలకు పాల్పడిన పక్షంలో విధుల నుండి తక్షణమే తొలగిస్తామని అన్నారు. ఇందుకు సంబంధించి హెచ్ఆర్డి విభాగం నుండి అడ్వైజరీ మెమోను జారీచేసినట్లు తెలియజేశార .అందరూ విధుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరించి,సంస్థ ప్రతిష్టను కాపాడాలని వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో భాగస్వామ్యులు కావాలని కోరారువనభోజనాలు

# వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు



**జగిత్యాల టౌన్, నవంబర్ 16,ప్రజాజ్యోతి**

కార్తీకమాసం పవిత్రత, పర్యావరణానికి దగ్గరగా ఉండే మన సంస్కృతిని ప్రతిబింబించే నెల గా భావిస్తారు. ఈ నేపథ్యంలో వెలమ సంక్షేమ మండలి జగిత్యాల శ్రద్ధగా నిర్వహించిన కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఆదివారం రోజు ఘనంగా జరిగింది. జగిత్యాల పరిసర ప్రాంతంలోని హరిత వాతావరణం నిండిన చెట్ల నీడలో, కుటుంబ సభ్యులు, మహిళలు, యువత, పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం సాంస్కృతిక వాతావరణంలో సాగింది. మహిళలంతా కార్తీక దీపాలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, యువత ఫోటోలు, వీడియోలతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అద్యక్షులు అయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు ,తాంద్ర అనిల్ రావు , యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్, పునుగోటి సురేందర్ రావు, బోయినపల్లి హరిప్రియ ఆయిల్నేని రాధిక సంజయ్ కుమార్ సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు ముప్పాళ్ళ రామచంద్రావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనికి చేసినజిల్లా విద్యాధికారి రాము

**మేడిపల్లి నవంబర్ 16 (ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆదివారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి పదవ తరగతి విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. పరీక్షల కోసం ఏ విధంగా చదవాలో సూచనలు ఇచ్చారు. స్టోర్ రూమ్,కిచెన్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం ఇతర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడి గుడ్లను నిర్మిత రోజుల్లో మాంసాహారం, అరటి పండ్లు అందిస్తున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు.



ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక

**- ప్రతిభ చాటిన కోరుట్ల శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థి గండ్ర నరహరి**

**- రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు అరుదైన అవకాశం**



**కోరుట్ల, నవంబర్ 16 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో మరోసారి తమ ప్రతిభను చాటుకుని పాఠశాల పేరును రాష్ట్రవ్యాప్తంగా నిలబెట్టారు. ముఖ్యంగా ఈ పాఠశాల విద్యార్థి గండ్ర నరహరి రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికై ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించే గౌరవం పొందాడు. తన పట్టుదల, ఆటలో వేగం, వ్యూహాపరమైన ఆలోచనలు నరహరిని ముందుకు నడిపించాయి.నరహరి ఆటతీరును పరిశీలించిన కోచ్‌లు,అధికారులు ఈ పిల్లవాడిలో ఉన్న క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, శారీరక సామర్థ్యాలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా చేస్తాయి.అని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నరహరి వంటివారు ప్రాతినిధ్యం వహించడం జిల్లా ఖో-ఖో క్రీడాభివృద్ధికి కూడా ముఖ్యాంశంగా మారింది.

**జిల్లా స్థాయి అండర్14 విభాగం ప్రతిభతో మెరిసిన చిన్నారులు**

ఒకే పాఠశాల నుండి పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి ఖో-ఖో పోటీల్లో మెరిసి అందరి దృష్టిని ఆకర్షించారు. అండర్%-%14 విభాగంలో బి. గంగాధర్,జి. నరేందర్, కే. భువన తేజ్,జతిన్ లు తమ అద్భుత ఆటతీరు, శ్రమ, జట్టు స్ఫూర్తితో ప్రతిభను చాటారు. వీరి ప్రదర్శన జిల్లా క్రీడాకారుల మధ్య ప్రసంశలు పొందింది. ముఖ్యంగా అండర్%-%14 వయస్సులో ఇంత మంచి ప్రదర్శన ఇవ్వడం పాఠశాలలోని క్రీడా శిక్షణ నిబద్ధతను మరోసారి రుజువు చేసింది.

**- సీనియర్ జిల్లా స్థాయిలో కూడా ఘన ప్రదర్శన**

సీనియర్ విభాగంలో కూడాజి. నరహరి,బి. నందేశ్వర్ లుతమ ఆటతో ప్రేక్షకులను మెప్పించారు. ఈ ఇద్దరు విద్యార్థులు ఫిట్‌నెస్, వ్యూహం, నిలకడయిన ఆటతీరుతో తమ జట్టుకు కీలకస్థంభాలుగా నిలిచారు. వీరి దీర్ఘకాలిక సాధన, కోచ్‌ల మార్గదర్శకత, పాఠశాల మద్దతు కలిసి విజయానికి దోహదమయ్యాయి.

**- పాఠశాల ప్రబంధకుల ఘన సన్మానం**

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాల కీర్తిని మరింత పెంచిన గండ్ర నరహరిని పాఠశాల ప్రబంధకులు, సమితి సభ్యులు, ఉపాధ్యాయులు ఆయన తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. పూలగుచ్ఛాలు అందించి, శాలువా కప్పి నరహరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు మాట్లాడుతూ మా విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా క్రీడల్లోనూ రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలు సాధించడం మా పాఠశాల క్రీడా విధానాలకు ఎనలేని గుర్తింపు. నరహరి వంటి విద్యార్థులు భవిష్యత్తులో జాతీయస్థాయిలో తెలంగాణకు కీర్తి తెచ్చే అవకాశం ఉంది అని పేర్కొన్నారు.

**- గతంలో కూడా విజయ పరంపర కొనసాగిన శిశుమందిర్ విద్యార్థులు**

శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల విద్యార్థి ఏ. విజయ్ గతంలో కూడా రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ఖో-ఖో పోటీల్లో అనేక పతకాలు, అవార్డులు సాధించారు. పాఠశాలలో క్రీడలు, శారీరక విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టడం, శిక్షకుల నిబద్ధత, విద్యార్థుల క్రమశిక్షణ ఈ విజయాల వెనుక ఉన్న ప్రధాన కారణాలు.

**- కోరుట్ల ప్రముఖుల అభినందనలు వెల్లువలా**

నరహరి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విషయం తెలిసిన వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియాలో కూడా నరహరిని అభినందిస్తూ పలువురు సందేశాలు పంపిస్తున్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం



**కొడిమ్యాల,నవంబర్ 16,(ప్రజాజ్యోతి):** మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన తైదల దుర్గయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.విషయం తెలుసుకున్న కోలకాని సత్యం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.మైసయ్య,గణేష్,రఘు,వినోద్,అంజయ్య,లక్ష్మన్,హనామ్మండ్లు,దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా తోపారపు రజనీకాంత్

**జగిత్యాల టౌన్, నవంబర్ 16,ప్రజాజ్యోతి**



జగిత్యాల జిల్లా మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం, ఆధునిక మత్స్యపారిశ్రామిక సదుపాయాల విస్తరణ లక్ష్యంగా జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష పదవి కోసం మత్స్యకార నాయకుడు తోపారపు రజనీకాంత్ నామినేట్ అయ్యారుతోపారపు రజనీకాంత్ మాట్లాడుతూ నన్ను జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘము అధ్యక్షులు గా ఎన్నికకు సహకరించిన మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,తుమ్మల నాగేశ్వరరావు , మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డి ,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు అలాగే నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు మీరు నా పై ఉంచిన అభిమానాన్ని ఎల్లపుడు కాపాడుకుంటాను అలాగే మత్స్యకారుల జీవిత ప్రమాణాలను పెంచడమే నా ప్రధాన లక్ష్యం.యువ మత్స్యకారులకు శిక్షణ, ఆధునిక మత్స్య పెంపక పద్ధతుల ప్రోత్సాహం, సహకార సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తాను అని అన్నారు.రజనీకాంత్ ఎన్నిక పట్ల స్థానిక మత్స్యకార సభ్యులు,సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో ఘనంగా ధన్వంతరి జయంతోత్సవాలు

**జగిత్యాల టౌన్, నవంబర్16, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్న సూర్య దేవాలయం లో మూడు రోజుల పాటు సాగే జయంతోత్సవాలు లో భాగంగా మొదటి రోజునశ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీధన్వంతరి జయంతోత్సవములు,శ్రీ ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను మొదటి రోజు 2025నవంబర్ 16 ఆదివారం కార్తీక మాసం శుక్ల పక్షం ద్వాదశి ఉ.గం. 5.15 ని.ల కు సుప్రభాత సేవ ధృవమూర్తులకు అభిషేకములు. ఉ.గం.8. సత్సంగ సభ్యుల చే భజన కార్యక్రమం, ఉ.గం. 10-15 ని ల కు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, రక్షా బంధనం, పంచగవ్య ప్రాశనం, పల్లకి సేవా, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్ లత,భారతాల రాజసాగర్, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి,ఎల్లమెల్లి సత్యనారాయణ, రాజేష్, సత్యనారాయణ, పెద్ది శ్రీనివాస్, రత్నాకర్, సాయికృష్ణ మహేందర్, మదన్,ప్రవీణ్,పులి శ్రీధర్, చెన్నూరి శ్రీధర్, తిరుమల శంకర్, రసూల్ జితేందర్ ,అర్చకులు ప్రణయ్,నరేష్, శ్రీహరి భక్తులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రన్ ఫర్ సోషల్ జస్టిస్

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి**

**బీసీ జేఏసీ కన్వీనర్ లింగంగౌడ్**




**మాడుగుల పల్లి (నవంబర్ 16)ప్రతినిధి రామకృష్ణ**

బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర పిలుపుమేరకు ఈరోజు బషీర్ బాగ్ లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం దగ్గర నుండి లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో రన్ నిర్వహించినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. డిసెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ కూటమిలో ఉన్నటువంటి ఇండియా భాగస్వామ్య పక్షాలు పార్లమెంట్లో బిజెపిని నిలదీయాలని, బీసీల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు రిజర్వేషన్ల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకూరి కిరణ్ ఆనంతుల సాయి ఈడిగ శ్రీనివాస్ స్వామి గౌడ్ పానుగంటి విజయ్ గూడూరు భాస్కర్ గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం మెగా జాబ్ మేళా విజయవంతం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి వాసు, నవంబర్ 16**

కార్పొరేట్ సామాజిక బాధ్యతలు భాగంగా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ను కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కొత్తగూడెం బస్టాండ్ దగ్గర గల కొత్తగూడెం క్లబ్ ఫంక్షన్ హాల్ మైదానంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ విశిష్ట అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీష్ వి పటేల్ ఐఎఎస్, కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్, సింగరేణి డైరెక్టర్ లు ఎల్. వి సూర్యనారాయణ, కే.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు ఐఏఎస్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు, జిఎం (పర్సనల్)లు జీ.వి కిరణ్ కుమార్, ఎజెఎం మురళీధర్ రావు పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలను వెలిగించి అనంతరం ముఖ్య అతిథులు విశిష్ట అతిథులు చేతులు మీదుగా సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఆదివారం నవంబర్ 16వ తేదీన నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాము లో ఉన్న కంపెనీ హెచ్ ఆర్ స్టాల్స్ ని ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళా ను ఇంత ఘనంగా నిర్వహించుటకు సహకరించిన సింగరేణి సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరీ ముఖ్యంగా ఈ జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే నిరుద్యోగ యువత కలల సాకారమే మా ప్రభుత్వ లక్ష్యం అని యువతకు ఉపాధి చూపించడం కోసం జాబ్ మేళాల నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాల అవకాశాలను కల్పించడం కొరకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా ప్రభుత్వ సంస్థ సింగరేణి సహకారంతో యువతకి ఉపాధి కల్పించేందుకు సత్తుపల్లి లో నిర్వహించిన ఈ జాబ్ మేళా కోసం హైదరాబాదు నుంచి 90 ప్రైవేట్ సంస్థలని ఇక్కడికి రప్పించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేటి ఆధునిక కాలంలో యువత ప్రపంచంలో ఏ మూలన ఉద్యోగ అవకాశాలు ఉన్నా సరే వాటిని అందిపుచ్చుకోవాలని, కేవలం స్థానికంగానే ఉపాధి కోసం ప్రయత్నిస్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు. సింగరేణి సహకారంతో రానున్న రోజుల్లో నగరంలో పలు కీలక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నిరుద్యోగి కూడా తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అభిలాషించారు .సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ మాట్లాడుతూ ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి వారికీ బృందానికి అభినందనలు తెలియజేశారు అలాగే నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాలను సద్వినియోగపరచుకొని వారి యొక్క కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చుకునే విధంగా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత ఉద్యోగ నియామకాల తో పాటు రాజీవ్ యువ వికాసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్యాల ను పెంపొందిస్తూ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.విశిష్ట అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీష్ వి పటేల్ ఐఎఎస్, కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ లు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఉద్యోగం తప్పనిసరిగా ఉండాలని మేము కూడా మధ్యతరగతి కుటుంబాల నుంచి చదువుకొని ఇప్పుడు ఉన్నత శిఖరాలను అవరోధించామని అలాగే మీరు కూడా చిన్న ఉద్యోగాలను చేరిన అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామని హాజరైన నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేశారు . సింగరేణి సంస్థ డైరెక్టర్ లు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వహణను సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐ ఆర్ఎస్ దిశ నిర్దేశాలతో ఈ కార్యక్రమం ను ఇంత చక్కగా నిర్వహించుకుంటున్నామని అన్నారు.ఈ జాబ్ మేళా నిర్వాహన కు ముఖ్య కారణం ఉద్యోగం లేని యువతకు సమాజంలో చిన్న చూపు ఉంటుందని, దాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు జాబ్ మేళా లను ఏర్పాటు చేసినట్లు వివరించారు .కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వాహణ కు ముఖ్య కారణం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరిక మేరకు వారు అడిగిన వెంటనే కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా కేటాయించిన నిధులతో ఈ జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామని ఈ జాబ్ మేళా వలన అనేక కుటుంబాలకు ఆర్థికలాబ్ది చేకూరుతుందని మరి ముఖ్యంగా ఈ జాబ్ మేళాలో ఎటువంటి ప్రీవియస్ ఎక్స్పిరియన్స్ తో పని లేకుండా అందరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని అలాగే నిరుద్యోగ యువతకు వారి
ఆసక్తిని బట్టి వివిధ స్థానిక సుదూర ప్రాంతాలలో కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందని అన్నారు.